క్లుప్తంగా

సన్మానం



కన్నాయిగూడెం: మండలంలో ఎస్సైగా వెంకటేశ్ ఇటీవల బాధ్యతలు చేపట్టగా ఓడబలిజల కుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల సర్వేశ్ ఆధ్వర్యంలో కులస్తులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీరాములు, కార్యదర్శి రఘుబాబు, బోట సమ్మయ్య, బోట భిక్షపతి, సతీష్, రాజు, వినోద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్



దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో ఆటో డ్రైవర్లకు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ఆదివారం కౌన్సెలింగ్ చేశారు. ఆటోడ్రైవర్లు లైసెన్స్‌ల తోపాటు ఆటోకు రిజిస్ట్రేషన్ కాగితాలు, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని స్పష్టం చేశారు. ఆటోలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను తీసుకెళ్లవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ల బాధ్యులు బండి శ్రీనివాస్, బాబురావు, బూర రామకృష్ణ, రాజు, గైని భాస్కర్, సాబిర్ పాషాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



నర్సంపేట : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన క్రమంలో పాలాయి శ్రీనివాస్‌ను పట్టణంలో పలువురు నాయకులు ఆదివారం శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, కందగట్ల టాకా రాజు, కల్వచర్ల ప్రవీణ్‌చారి, బలభక్తుల బ్రహ్మచారి, ఎస్.చందు, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత



దామెర : మండలంలోని వెంకటపూర్ గ్రామంలోని రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న గుంతలను ఎస్సై అశోక్ పరిశీలించి పూడ్చివేయాలని స్థానికులను ఆదేశించారు. దీంతో మాజీ సర్పంచ్ పున్నం సంపత్, స్థానికులు ప్రొక్లెయినర్‌తో గుంతలను పూడ్చివేశారు. అనంతరం సంపత్‌ను, స్థానికులను ఎస్సై అశోక్ అభినందించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్సై స్థానికులకు సూచించారు.

వాగుపై బ్రిడ్జి నిర్మించేనా?

- వర్షాకాలంలో చాకలి వాగు దాటేందుకు ప్రజల ఇబ్బందులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



చాకలి వాగు

వాజేడు: వర్షాకాలం వచ్చిందంటే కోయవీరాపురం గ్రామస్తులకు రహదారి కష్టాలు మొదలైనట్లే. కోయవీరాపురం గ్రామం నుంచి జాతీయ రహదారి వరకు రెండు కిలో మీటర్ల రహదారి ఉంటుంది. కోయవీరాపురం గ్రామంలో సుమారుగా 60 కుటుంబాలు 360 మంది జనాభా ఉన్నారు. మండల కేంద్రానికి ఏ పనికి వెళ్లాలన్నా రహదారికి గుండా వెళ్లాల్సిందే. అయితే రహదారి మధ్యలో చాకలి వాగు అడ్డంగా ఉండడంతో వర్షకాలంలో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు సంవత్సరాల నుంచి మొర పెట్టుకుంటున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ప్రతీ ఏడాది వర్షాకాలం సమయంలో వచ్చే వరదలతో గిరిజనులకు రహదారి తిప్పలు తప్పడం లేదు. మండల కేంద్రంలోని కార్యాలయాలకు, వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు, రేషన్ సరుకులు తెచ్చు కోవడానికి, విద్యార్థులు కళాశాలకు వెళ్లాలన్నా వరద వస్తే వెళ్లలేని పరిస్థితి. గతంలో రేషన్ సరుకుల తీసుకువస్తున్న సర్వేశ్వరావు వాగు దాటుతూ కొట్టుకుపోయాడు.

హామీని మరిచిన ప్రజాప్రతినిధులు, అధికారులు

2004వ సంవత్సరంలో కోయవీరాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించిన అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ వాగుపై రూ.10 లక్షలతో బ్రిడ్జిని మంజూరు చేస్తున్నట్లు ప్రజల మధ్యన ప్రకటించారు. నేటి వరకు అది రూపు దాల్చుకోలేదు. 2014లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కోయవీరాపురం గ్రామానికి ప్రచారం కోసం వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులను గ్రామస్తులు నిలదీశారు. సాకలి వాగుపై బ్రిడ్జిని నిర్మిస్తేనే తామంతా ఓట్లు వేస్తామని లేకపోతే వచ్చిన దారిన వెళ్లాలని తేల్చి చెప్పారు. దీనికి అంగీకరించిన అప్పటి నాయకులు గ్రామస్తులకు హామీ పత్రాలను రాసి ఇచ్చారు. ఇప్పటి వరకు దాని ఊసే లేకుండా పోయింది. స్థానిక అధికారులకు, ఐటీడీఏకు తమ గోడుపట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని తమ గ్రామానికి వెళ్లే మార్గంలో అడ్డంకిగా ఉన్న చాకలి వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని వారు కోరుతున్నారు.

అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి



గ్రామస్తులతో మట్లాడుతున్న ఎస్సై తిరుపతి రావు

వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తిరుపతి రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఒంటిమామిడి గ్రామంలో కార్డన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున గ్రామస్తులు ఎవరు ఇతకు , చాపలను పట్టెందుకు వెల్లవద్దని సూచించారు. గ్రామంలోకి ఎవరైన అనుమానిత వ్యక్తులు , అపరిచిత వ్యక్తులు వచ్చినట్లు అయితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వ్యక్తులు వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈకార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యలపై స్పందించాలి



దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

ములుగు రూరల్: అంగన్‌వాడీల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు సుమలత అన్నారు. జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 65 సంవత్సరాలు నిండిన అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను విధుల నుంచి తొలగించి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను తక్కువగా అందించడం సరికాదని అన్నారు. నూతన జీఓ విడుదలయ్యేంత వరకు అంగన్‌వాడీలను విధులకు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు రత్నం రాజేందర్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సమ్మక్క, సద్మ, భాగ్యలక్ష్మి, మోక్షరాణి, అరుందతి, ధనలక్ష్మి, విజయ, రుక్మిణి, సునీత, రమాదేవి, శాంతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



యువకులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న సీఐ బండారి కుమార్

వెంకటాపురం(కె): రక్తదానం ప్రాణదానంతో సమానం అని సీఐ బండారి కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉప్పేడు గొల్లగూడెం గ్రామంలో చేయూత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీఐ ప్రారంభించి మాట్లాడారు. యవత అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని అన్నారు. రక్తదానం ఆపదలో తోటి మనిషికి ప్రాణం పోసే విలువైన సహాయం అన్నారు. ఉప్పేడుగొల్లగూడెం యువతను ఆదర్శంగా తీసుకోని మరికోంత మంది ముందుకు రావాలని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సూమారు 20 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, చేయూత స్వచ్ఛంధ సంస్థ నిర్వహకుడు చెడెం సాయి ప్రకాశ్, గ్రామస్తులు గుండెల ప్రశాంత్ రవుల నాని, గుండెల మధు, కన్నెబోయిన నర్సింహారావు, తోట పూర్ణ, జాగర మహేష్, సంతోష్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో పీరీల ఊరేగింపు



పీరీలను ఊరేగిస్తున్న ముస్లింలు

శాయంపేట : మండల కేంద్రంలోని ముస్లింలు పీరీలను ఆదివారం ఊరేగించారు. ప్రతి వాడ వాడకు తిరుగుతూ ప్రజలను దీవించారు. ఈ సందర్భంగా మత పెద్ద షఫీ మాట్లాడుతూ.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకున్నట్లు తెలిపారు. మొహరం పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు పీరీలతో గ్రామంలో ప్రతి ఇంటింటి తిరుగుతామని తెలిపారు.

ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



భూపాలపల్లి రూరల్: ప్రకాశ్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు



మల్హర్: సన్మానిస్తున్న జగన్‌నాయక్, నాయకులు

భూపాలపల్లి రూరల్: రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైనా డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డిని ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ నాయకులు మర్యాదపూర్వరంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మల్హర్: రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన అయిత ప్రకాశ్‌రెడ్డిని మండలంలోని అన్సాన్‌పల్లి మాజీ సర్పంచ్ గుగులోతు జగన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రకాశ్‌రెడ్డిని జగన్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ బూత్ కమిటీ అధ్యక్షుడు కుడుమల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల రాజయ్య, శ్రీనివాస్, రవీందర్, రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నబోయినపల్లిలో వైద్యశిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఏటూరునాగారం: మండలంలోని చిన్నబోయినపల్లిలో డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మాజీ వైఎస్ ఎంపీపీ సంజీవ్‌రెడ్డి సోదరులు వారి తల్లిదండ్రులు తుమ్మ కోమల సాయిరెడ్డి జ్ఞాపకార్థం ఆదివారం మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మెడికవర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సౌజన్యంతో 20 రకాల వైద్యులతో ఈ క్యాంపు నిర్వహించారు. అన్ని రకాల వ్యాధులకు టెస్టులు స్కానింగ్ చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు వెల్లడించారు. పేద ప్రజలు సరైన వైద్యం లేక ప్రాణాలు కోల్పోతున్నారని ప్రజల మెరుగైన వైద్య సేవలు అందిచలానే ఈ క్యాంపు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

పట్టుతప్పితే.. ప్రాణాలు గోవిందా..



లారీ క్యాబిన్‌పై కూర్చుని వెళ్తున్న హమాలీలు

శాయంపేట : పట్టుతప్పిందా.. ప్రాణాలు గాల్లోనే కలిసిపోతాయి..ఇంత నిర్లక్ష్యంగా ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు, హమాలీ కార్మికులు. రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలల్లో ధాన్యం లోడు చేసిన హమాలీలు పట్టుతప్పి పడితే ప్రమాదమని తెలిసి లారీ క్యాబిన్‌పై కూర్చుని ప్రయాణిస్తున్నారు. ఆదివారం ఓ లారీ క్యాబిన్‌పై హమాలీలు కూర్చోని ప్రయాణించడడం 'సాక్షి' క్లిక్ మనిపించింది. మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఆరెపల్లిలోని ప్రభుత్వ గోదాంలో నిల్వ చేసి ఆ ధాన్యాన్ని రైస్ మిల్లుకు తరలిస్తున్నారు. ఇందులో భాగంగా మిల్లర్లు హమాలీలకు ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉండగా వాటిని పట్టించుకోకపోవడంతో హమాలీలు ల్యారీ క్యాబిన్ పైన ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట నుంచే ప్రయాణిస్తున్న వారు సైతం అటు వైపు దృష్టి సారించడం లేదు. ఇప్పటికైనా పోలీసులతో పాటు, రవాణా శాఖ అధికారులు పట్టించుకుని హమాలీలు క్యాబిన్ పైన వెళ్లకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మొగుళ్లపల్లి: మండలంలోని ఇస్సిపేట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2003-04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి గురువులను మెమొంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, హుస్సేన్, బ్రహ్మానందం, రవీందర్, మల్లయ్య, సుధాకర్, రామచంద్రయ్య, సంపత్, తిరుపతి, రాజేందర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ ఎన్నిక వాయిదా

మల్హర్: మండలంలోని తాడిచర్ల సహకార (పీఏసీఎస్) సంఘం నూతన చైర్మన్ ఎన్నిక కోరం లేక వాయిద పడింది. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించాల్సిన చైర్మన్ ఎన్నికకు నిర్ణీత సమయానికి ఎన్నికల నిర్వహణకు సరిపడా కోరం(7) పాలక వర్గ సభ్యులు రావల్సి ఉండంగా ఐదుగురు మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం లేక పోవడంతో నేటి (సో మవారం) రోజుకు చైర్మన్ ఎన్నిక వాయిద వేశా రు. ఉదయం 8:30 గంటలకు పాలక వర్గ స భ్యులందరూ సకాలంలో హాజరు కావాలని ఎ న్నికల అధికారి రాజు పీఏసీఎస్ కార్యాలయం గోడకు సిబ్బందితో నోటీసు అంటించారు.

క్రీడలతో మానసికోల్లాసం



షటిల్ కోర్టులో యువకులతో ఎస్సై ప్రసాద్

టేకుమట్ల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలోని షటిల్ కోర్టు, వాకింగ్ ర్యాంప్ ఏర్పాటు చేసి ప్రతీ రోజు యువకులకు షటిల్ ఆడిస్తూ, ఎస్సై కూడా ఆడుతూ ఆటలపై వారికి ఆసక్తి కలిగేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. క్రీడల వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. అన్ని రకాల క్రీడల్లో యువత ప్రతిభ చూపాలని, క్రీడల వల్ల ఉద్యోగ అవకాశాలు సైతం ఉంటాయని అన్నారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ కెరీర్‌పై దృష్టి సారించి భవిష్యత్ తరాల వారికి మార్గదర్శకంగా ఉండాలన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తం..

- పొంచి ఉన్న సీజనల్ వ్యాధుల ముప్పు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు



మంచినీటి బావిలో క్లోరినేషన్ చేస్తున్న సిబ్బంది



దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

మొగుళ్లపల్లి: వానాకాలంలో అపరిశుభ్రత కారణంగా గ్రామాల్లో, దోమలు, ఈగలు రాజ్యమేలుతాయి. వీటి వ్యాప్తితో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ రోగాలతో మంచం పడుతోంటారు. వానాకాలంలో వర్షపు నీరు ఎక్కడ పడితే అక్కడ నిల్వ ఉంటుంది. నిల్వ నీటిలో దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయి. దోమల వల్ల మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వచ్చి కొందరు మత్యువాత పడుతున్నారు. గ్రామాల్లో ఖాళీ స్థలాల్లో పెరుగుతున్న పిచ్చి మొక్కలు, మురుగు కాలువలు సైతం దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి.

గ్రామ పంచాయతీల్లో చర్యలు..

మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో దోమలు వ్యాప్తి చెందకుండా పంచాయతీ సిబ్బంది చర్యలు చేపడుతున్నారు. దోమలను చంపేందుకు బయోలర్వాలను మురికి కాల్వల్లో, నిల్వ నీరు ఉన్న గుంతల్లో పిచికారీ చేస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు బ్లీచింగ్ చల్లుతున్నారు..

నిరంతరం పారిశుద్ధ్య పనులు



మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహిస్తున్నాం. అన్ని గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేశాం. మంచి నీటి బావుల్లో, వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేశాం. కొనసాగుతున్నాయి.

- వీరస్వామి, ఎంపీఓ

శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం..



మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వర్షాకాలంలో కాచిచల్లార్చిన నీటిని తాగాలి. జర్వం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల దృష్ట్యా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం.

- డాక్టర్ నాగరాణి, మండల వైద్యాధికారి

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- క్లోరినేషన్ చేసిన నీటిని, కాచి చల్లార్చిన నీటినే తాగాలి.
- క్లోరినేషన్ మాత్రలను తాగునీటి బిందెల్లో వేసి తాగాలి.
- పరిసరాల్లో పిచ్చిమొక్కలు లేకుండా, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- దోమ తెరలు వాడాలి.
- వేడి ఆహారం తీసుకోవాలి.
- కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తినాలి.
- ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి.

ఘనంగా బీరన్న బోనాలు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని బీరన్న ఆలయంలో యాదవులు ఆదివారం బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. మండల కేంద్రంతో పాటు గుడెప్పాడ్, తిరుమలగిరి గ్రామాల్లోను గొల్ల కురుమలు బీరన్న ఆలయానికి డప్పుచప్పుళ్లతో చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. పిల్లాపాపలను సల్లగా చూడాలని వారు ప్రత్యేక పూజలు చేశారు.

ప్రతీ ఇంటి ఎదుట మొక్కలు నాటాలి

మహబూబాబాద్ అర్బన్: ప్రతీ ఒక్కరూ ఇంటి ఎదటు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని అనంతాద్రి హైమా గార్డెన్ వెల్ఫేర్ సొసైటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కాలనీ వాసులందరు ఐకమత్యంతో ఉండాలని, ఏ సమస్య వచ్చిన పరిష్కారం దిశగా ముందుడాలన్నారు. ఈసందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం హైమా గార్డెన్ ఆవరణలో ఎమ్మెల్యే మొక్క నాటారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చల్లగుండ రాజేష్, ప్రధాన కార్యదర్శులు కన్న అశోక్‌బాబు, బిక్కి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, నాయకులు ఘనపురం అంజయ్య, వార్డు కౌన్సిలర్లు కొడి నాగలక్ష్మి శ్రీనివాస్, హరిసింగ్, భూక్య రవి ఉన్నారు.

విహారయాత్రలో విద్యార్థులు



డోర్నకల్: డోర్నకల్ జెడ్పీహెచ్ఎస్ చేపట్టిన విజ్ఞాన, విహార యాత్ర విజయవంతమైంది. ప్రైమినిస్టర్స్ రైజింగ్ ఇండియా స్కీంలో భాగంగా ములుగు జిల్లాలోని లక్నవరం సరస్సు, రామప్ప దేవాలయాన్ని విద్యార్థులు సందర్శించారు. హెచ్ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, శంకర్, శ్రీనివాస్, మంజులత, అమీనా, వసంతరాణి, కృసాకాంత, గ్రేసమ్మ పాల్గొన్నారు.